వన ప్రమాణాల పెంపుదలే ధ్యేయం

గడప గడపకూ మన ప్రభుత్వంలో రెవెన్యూ మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మండలంలోని ఒప్పంగి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి ధర్మాన ప్రసాదరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాల దృక్పథం, ప్రయోజనం అన్నవి అభివృద్ధికి దోహదపడతాయని, అందుకే సుస్థిరాభివృద్ధే ధ్యేయంగా, జీవన ప్రమాణాల ఉన్నతే లక్ష్యంగా చేసుకుని తాము పాలన సాగిస్తున్నామన్నారు. ఒప్పంగి అంటే చైతన్యవంతమైన గ్రామం. గతంలో కూడా ఇదే నిరూపణ అయింది. ఈరోజు ఈ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉంది. ప్రతి పేద కుటుంబలో ఉండే విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించి, పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలన్నదే సీఎం జగన్ ఆలోచన. అందులో భాగంగానే పాఠశాలల్లో మార్పులు చేశాం. నాడు-నేడు పేరిట వాటిని అభివృద్ధి చేశాం. సిలబస్‌లో మార్పులు చేయించాం. తమ పిల్లలను బడికి పంపే తల్లుల అకౌంట్లో అమ్మఒడి పేరిట రూ.15వేలు జమ చేశాం. చంద్రబాబు ఎప్పుడూ సైకిళ్లు, పాల క్యాన్లు ఇచ్చారే తప్ప ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఏం చేశారు? రూ.2 వేలు పెన్షన్ ఇచ్చాను అంటున్నారు. ఎప్పుడు ఇచ్చారంటే ఆ పెంచిన పెన్షన్ కూడా ఎన్నికల ముందు కాదా? అని అడుగుతున్నాను. దేశానికే ధాన్యాగారం అయిన మన రాష్ట్రంలో విద్యకు గత ప్రభుత్వాలు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వలేదు. కానీ ఇప్పుడు అది రాజ్యాంగ కల్పించిన హక్కుగా సీఎం జగన్ అందిస్తున్నారు. 20 వేల మందికి పైగా పేదలకు శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజలకు ఇంటి స్థలం ఇచ్చాము. చంద్రబాబు ఒక్క సెంటు అయినా పేదలకు ఇచ్చారా? ఇల్లు లేని నిరుపేదలకు ఇన్నాళ్లకు సీఎం జగన్ ఉపశమనం కలిగించారు. కుటుంబాన్ని అభివృద్ధి చేయ డంలో పురుషులు కంటే ఇల్లాలే ఎక్కువ శ్రమిస్తారు. అందుకే ఇల్లాలు పేరు మీద అన్ని పథకాలు ఇస్తున్నారు సీఎం జగన్. మా కార్యకర్తలు ఎక్కడా ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోరు. మధ్యవర్తుల ప్రమేయం అన్నది లేకుండా పథకాలు అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదే. యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, ఎంపిపి అంబటి నిర్మల శ్రీనివాస్, జెడ్పీటీసి రుప్పా దివ్య, సర్పంచ్ చల్లా వాణి దేవి, ఏఎంసి చైర్మన్ ముకళ్ల తాతబాబు, వైస్సార్సీపీ నేతలు అంబటి శ్రీనివాసరావు, చల్లా రవి కుమార్, పెద్దిన ఉమ, చిట్టి జనార్ధనరావు, ఎం.ఎల్.బి శాస్త్రీ, గోందు కృష్ణ, అల్లు లక్ష్మీనారాయణ, గుండ మోహన్, ఆదిత్యనాయుడు, గుండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో సంక్షేమ పాలన : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి నవరత్నాల ద్వారా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఇచ్చినమాట ప్రకారం పెన్షన్ పెంచుకుంటూ పోతాను అన్నమాటకు అనుగుణంగా 2500 నుండి 2750 పెంచారన్నారు. బూర్జ మండల కేంద్రంలో 85వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ పెరిగిన పెన్షన్ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లేదని పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా పథకాలు పంపిణీ జరుగుతుందని ఆయన తెలియజేశారు. గడపగడపకు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి వచ్చిన సమస్య బూర్జ మండల కేంద్రం అయినప్పటికీ బస్సులు రాకపోవడం వలన ప్రయాణికులు నానా ఇక్కట్లు పడుతున్నామని స్పీకర్‌కి ఫిర్యాదు చేశారు. స్పీకర్ వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. బస్సుని వెంటనే పునరుద్ధరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్ణేన నాగే శ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జీపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు కరణం కృష్ణమ నాయుడు డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ, సర్పంచ్ తొత్తడి కృష్ణ, స్థానిక నాయకులు తొత్తడి సురేష్, వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ, నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన జనసేన సైనికులు

విశాలాంధ్ర-కంచిలి : రోడ్లపై ఉన్న రైతులు జనసేన ఇంచార్జ్ దాసరి రాజు ని మంగళవారం ఉదయం 10:30 సమయంలో సంప్రదించగా మేరకు ఇచ్ఛాపురం జనసేన ఇంచార్జ్ దాసరి రాజు కంచిలి మండలం తాసిల్దారుని కలవడం జరిగింది. ఎమ్మార్వో స్పందించి నాలుగు మండలాల్లో ఉన్న మిల్లర్లు కు పూర్తి స్థాయిలో పర్మిషన్ ఇవ్వలేదని ఎమ్మార్వో తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై దాసరి రాజు వెంటనే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి 24 గంటల్లో రైతు సమస్యను పరిష్కరించవలసిందిగా ఎమ్మార్వోకివినతి పత్రం అందజేయడం జరిగింది. లేనియెడల రైతులతో జనసేన శాంతియుతంగా ధర్నా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచిలీ జడ్పిటిసి అభ్యర్థి దాక్కరి ఈశ్వరరావు మన్మధ దుంగు భాస్కరరావు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో మిస్సింగ్ కేసును చేధించిన ఎస్ఐ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కొత్తపేటకు చెందిన వివాహిత అదృశ్యమైందని అమె కుటుంబ సభ్యులు సోమవారం పిర్యాదు చేయటంతో స్థానిక ఎస్ఐ షేక్‌ఖాదర్‌భాషా 24 గంటల్లో కేసును చేదించి అదృశ్యమైన వివాహితని మంగళవారం పట్టుకొని అమె భర్త, తల్లిదండ్రులకు అప్పజెప్పారు. అదృశ్యమైన వివాహిత వివరాలు మేరకు అమె భామిలో ఉన్నట్లు గుర్తించి అమెను పట్టుకొన్నామని, ఇంట్లో జరుగు కుటుంబకలహాలు కారణంగా భర్తకు దూరంగా ఉండాలని ఉద్దేశ్యంతో ఎవరికి చెప్పకుండా తన బంధువులు ఇంటికి బామిని వెళ్ళిందని ఎస్ఐ ఖాదర్‌భాషా తెలిపారు. వివాహితను పట్టుకొని అప్పజెప్పినందుకు ఎస్ఐకు అమె బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈయనతో పాటు ఏఎస్ఐ నాగభూషణరావు, కానిస్టేబుల్ చింతాడ దుర్గారావులు ఉన్నారు.

ఆక్రమణలు తొలగించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణం పరిధిలో పలు ప్రభుత్వ స్థలాల్లో ప్రజా ప్రతినిధుల సహకారంతో చేసుకున్న ఆక్రమణలను మంగళవారం తహశీల్దార్, ఏ.సింహాచలం ఆధ్వర్యంలో ప్రొక్లెయినర్‌తో తొలగించారు. స్థానిక సత్యవరం జంక్షన్‌లో సర్వే నెంబర్-94/3లో వున్న సుసరాం చెరువులో ఆక్రమణ తొలగించగా, స్థానిక నరసన్న చెరువులో గర్భాన్ని ఇండ్ల స్థలములుగా మార్చి, విక్రయించేందుకు ప్రయత్నించగా ఆ స్థలాన్ని తొలగించారు. అలాగే సర్వే నెంబర్-178/3లో పాలకర్ర చెరువులో ఆక్రమణలను, హెచ్.పి గ్యాస్ గోదాము ప్రక్కన జాతీయ రహదారి ప్రక్కన సర్వే నెంబర్-426లో ఇళ్ళు నిర్మాణం కోసం చేసిన ఆక్రమణను తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్, సింహాచలం మాట్లాడుతూ ప్రభుత్వ, రెవెన్యూ స్థలాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా చేసుకున్న ఆక్రమణలను తొలగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్, హేమసుందర్, ఆర్ఐ, అన్వేష్, విఆర్వోలు, మారెల్ల అప్పల నాయుడు, తొట లక్ష్మణరావు, శ్రీనివాసరావు, శ్యామసుందర్, గవరయ్య తదితరులు పాల్గొన్నారు.

జిఒ 52 శ్రీశ్యాముల్ ఆనంద్ ఏక సభ్య కమీషన్‌ను తక్షణమే రద్దు చేయాలి

ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరహాల కృష్ణారావు

విశాలాంధ్ర-టెక్కలి: ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ల ప్రాణానికి శాపంగా మారిన జిఒ ఎమ్ఎస్ నెం :52 ను వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరహాల కృష్ణారావు ప్రభుత్వంకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రకులాలకు చెందిన బోయ, వాల్మీకి, ఒడ్డి, ఒరియా (నకిలీ బెంతు ఒరియా)లను ఆదివాసీ తెగల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ నిర్ణయం ఆదివాసీ సమాజానికి తీరని అన్యాయమని అన్నారు. 40లక్షలు కలిగిన బోయ, వాల్మీకి లను శ్రీకాకుళం జిల్లా లో ఒడ్డి, ఒరియా (నకిలీ బెంతు ఒరియా) లు 50 వేలు మంది వున్నారని, 40లక్షల50 వేలు మంది అగ్రకులాలను 32 లక్షలు వున్నా ఆదివాసీ తెగ లలో చేర్చాలని ప్రయత్నం చేస్తుందని అగ్రకులాల ఆదివాసీ తెగల జాబితాలో చేర్చే ప్రయత్నం అపకపోతే ఈ ప్రభుత్వం కు తగిన బుద్ది చెప్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ(గిరిజన) చైతన్యవేదిక శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సవర చొక్కారావు, జిల్లా కార్యదర్శి నడిపింటి నాగరాజు, కన్వీనర్ సలాసాన షణ్ముఖరావు, నందిగం మండల అధ్యక్షులు మొగిలిపాటి జగ్గారావు, జన్ని కాంతారావు, సవర కూర్మారావు పాల్గొన్నారు.

మెట్టూరు బిట్-2కు జలజీవన్ నిధులు మంజూరు

ఎమ్మెల్యేకి సర్పంచ్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం మెట్టూరు బిట్2 నిర్వాసితుల కాలనీ (ఒక పంచాయతీ)లో ఇంటింటికి మంచి నీటి కుళాయి పథకం కింద రూ.79 లక్షలు జలజీవన్ నిధులు మంజూరైనట్లు సర్పంచ్ ఎర్లంకి ధర్మారావు తెలిపారు ఇందుకు సంబంధించి పథకం మంజూరు, అమలు తదితర అంశాలతో కూడిన బుక్ లెట్‌ను సర్పంచ్ ఎర్లంకికి జలజీవన్ ప్రతినిధి అందజేశారు. కాగా మా పంచాయతీలో నివసిస్తున్న వారందరూ వంశధార ప్రాజెక్ట్ నిర్వాసితులు ఇక్కడ నీటి ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పథకాన్ని మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే శాంతికి పంచాయతీ ప్రజలు తరుపున కృతజ్ఞతలను సర్పంచ్ ఎర్లంకి తెలిపారు.

సిసి రోడ్డు పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం ఒంకులూరు గ్రామంలో 2 లక్షల 50 లక్షల రూపాయల పంచాయతీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ ప్రతినిధి జోగి అప్పారావు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో గ్రామాలాభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు సందుపల్లి మోహనరావు, ఆది బలిజ సంఘం అధ్యక్షులు లండ శ్రీను, మాజీ సర్పంచ్ వల్లభరావు, లండ శేషయ్యలు పాల్గొన్నారు.

సర్పంచే... సేవకుడై

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కోటబొమ్మాళి పంచాయతీ ప్రకాష్‌నగర్ కాలనికి చెందిన నౌపడ సత్తిబాబు ఆటో ప్రమాదంలో మృతిచెందాడని తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పరామర్శకు వెళ్ళారు. ఆసమయంలో మృతదేహాన్ని మార్చురికి తరలించటానికి అక్కడ సిబ్బంది లేకపోవడంతో మృతుడు బంధువులతో కలిసి సర్పంచ్ సంజీవరావు స్ట్రెచర్‌ను లాగుకుంటూ మార్చురీకి తీసుకెళ్ళారు. దీంతో ఆసుపత్రిలో ఉన్న రోగులు, వైద్యులు సర్పంచ్‌ను అభినందించారు.

రైస్‌మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మందస: మందస రైస్ మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మిల్లర్లతో బ్యాంక్ గ్యారంటీ కట్టించాలని, రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లు కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. తహశీల్దార్ బి.పాపారావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి మట్ట ధర్మారావు మాట్లాడుతూ రాధాక్రిష్ణాపురంలోని రైస్‌మిల్లు యాజమాన్యం బ్యాంకు గ్యారంటీ కట్టనందువలన మండలంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకోవడం లేదన్నారు. దీనివలన రైతులను పలాస, సోంపేట, టెక్కలి దూరప్రాంతాలకు పంపుతున్నారని వాపోయారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారం చేస్తున్న మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గణపతి, షన్ముఖరావు, లింగయ్య, చింతాడ రామారావు, చింతాడ భాస్కరరావు, మట్ట పరయ్య, కొర్రాయి రామారావు, చింతాడ చలపతి, సీఐటియు మండల కార్యదర్శి పి.దేవేంద్రలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

విశాలాంధ్ర-సోంపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. విద్యార్థులను హైస్కూల్ స్థాయి నుంచి తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం బాలబాలికలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తుందని అన్నారు. సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ఆయన ట్యాబ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, పొడుగు కామేష్, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏభై ఎకరాల్లో మోడల్ బ్లాక్స్

విశాలాంధ్ర-బూర్జ: మండలంలోని పాలవలస యూనిట్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రబిలో మోడల్ బ్లాక్స్ ఏభై ఎకరాల్లో వేయడమైనదని యూనిట్ ఇన్చార్జ్ గురువు జగన్మోహనరావు తెలియజేశారు. వీటి కోసం సరిపడా ఘనజీవామృతం మరియు ,ద్రవ జీవామృతం తయారు చేసి రైతులకు అందజేశామన్నారు. ఈ జీవామృతం ఇది పంట పెరుగు దలకు మరియు భూమిలో సూక్ష్మ జీవులను పెంపొందించు టకు ఉపయోగపడుతుందని యూనిట్ ఇంచార్జి గురువు జనార్ధనరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ 2 శ్రావణి, సీఆర్‌పీ, టీవీతవిటినాయుడు, వరలక్ష్మి, చంద్రకళ, జ్యోతి, ఎంటీ చిన్నమ్మడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

మహిళలకు వేగుచుక్క సావిత్రీబాయిపూలే

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రపంచంలో ఉన్న మహిళలందరికీ వేగుచుక్కగా దేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే నిలుస్తారని వక్తలు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని గాంధీ స్మారక నిధి అధ్వర్యంలో గాంధీ మందిరంలో సావిత్రీబాయిపూలే 192వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు డాక్టర్ అరవింద్, సురంగి మోహన్రావు, రిటైర్డ్ జడ్జి పప్పల జగన్నాథరావు, జామి భీమశంకర్, బిఎసిపి జిల్లా ఇన్చార్జి ఎల్.గరికివాడు, జిల్లా అధ్యక్షులు డి.రామప్పడు, పొందూరు సర్పంచ్ రేగిడి లక్ష్మీదేవి బృందం పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన భర్త పూలే సహకారంతో ఉన్నత విద్యను అభ్యసించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పేరు గాంచారన్నారు. మహిళలకు విద్య అందించాలనే సామాజిక చైతన్యాన్ని పూలే దంపతులు ప్రపంచానికి చాటిచెప్పారని కొనియాడారు. అణచివేత, వివక్షతకు వ్యతిరేకంగా పూలే దంపతులు చేసిన కృషిని స్ఫూర్తిగా ప్రతిఒక్కరు తీసుకొని మహిళాభ్యుదయానికి తోడ్పాటును ఇవ్వాలన్నారు. అనంతరం సావిత్రీబాయి పూలే చైతన్యదీప్తి అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో గాంధీ మందిర నిర్వాహకులు బరాటం లక్ష్మణరావు, మహిబుల్లా ఖాన్, నక్క శంకరరావు, మెట్ట అనంతంభట్లు, పందిరి అప్పారావు, భారతి బిఎస్పి నాయకులు జి.ఇల్లయ్య, ఎస్.శ్రీనివాసరావు, నరసింగయాదవ్, జి. రామారావు, ఎన్. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విగ్రహదాత డాక్టర్ అరవింద్ దంపతులను నిర్వాహకులు సత్కరించారు.

ఎల్ఎన్‌పేటలో : సమాజిక సమస్యలపై స్త్రీలను చైతన్యపరిచిన మానవతామూర్తి సావిత్రిబాయి పూలే అని మహిళా ఉపాధ్యాయులు ఎస్.ఎల్.ఎన్.కుమారి (రాధిక), ఎస్.పద్మావతి, పి.రమణమ్మ, కె.విగ్దేవి అన్నారు. రావిచంద్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే 192వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన భర్త పూలే సహకారంలో ఉన్నత విద్యను అభ్యసించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పేరుగాంచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్యామ సుందరరావు, బి.రామ లక్ష్మణరావు, పి.కాశీ విశ్వనాథరావు, ఎమ్.శ్రీనివాస రావు, ఎస్.విక్రామ్‌రావు, బి.రామక్రిష్ణ, పి.శ్రీనివాసరావు, ఎ.గోవిందరావు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సుపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణనందు లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్ పర్సన్, దివ్యాంగ ఉద్యోగ సంఘనాయకుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్ డా॥ఎం.కె మిశ్రో అధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నార్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు ఆరుద్ర, సంగీత, విజయలక్ష్మి, ఉమెన్ వెల్ఫేర్ సెక్రటరీ భాగ్యలక్ష్మీలను సన్మానించారు. డా॥మిశ్రో సావిత్రిభాయి పూలే జీవిత విశేషాలను వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం జి.ఎమ్ పాత్రో, ఉపాధ్యాయుడు టి.ఉపేద్ర, ఎన్ఆర్‌జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ్ పాణిగ్రాహి, వాలంటీరి తిరుపతిరావు, పాణిగ్రాహిలు విద్యార్థి-విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలు ప్రతి ఒక్కరు ఆచరించాలి

పలాసలో : మంగళవారం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వైకుంతరావు అధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతిని, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు యామిని, వాసంతి, అరుణకుమారి, లక్ష్మీ బాయి, రాజేశ్వరిలను సన్మానిం చారు. ఈసందర్భంగా వారు మాట్లా దుతూ ఆనాడు సావిత్రిబాయి ఎన్నో అవమానాలు ఎదుర్కొని బాలిక విద్యకు ప్రోత్సహించడం వలన ఈనాడు మహిళలు విద్య, ఉద్యోగాల్లో ముందడుగులో ఉండడానికి ఆవిడ చేసిన కృషి ఫలితమే అని తెలిపారు.

కాశీబుగ్గలో : పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మహిళా ఉపాధ్యాయుల దినోత్స వం, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రి సాయిపూలే జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు ఎ.ఝాన్సీ, ఎ.సరస్వతి, బి.సాగరిక, డి.మమత, ఎన్.భవానీలను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, ఎ.జి.ఎం.వో పి.చిరంజీవులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో : భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయు రాలు, సావిత్రి భాయి పూలే జీవితం పలువురికి ఆదర్శమైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, డా.ఎం.ఆర్.జ్యోతి ఫ్రెడరిక్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి కళాశాల సిబ్బంది పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండలంలోని చోడవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు, ఆర్.దమయంతి ఆధ్వర్యంలో, చిక్కాలవలస పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, బమ్మిడి శ్రీరామ మూర్తి ఆధ్వర్యంలో, సత్యవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, శాంతి ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు, డా.పి.అన్నాజీరావు, డా.జి.రవికుమార్, ఎస్.పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో : మహిళా అభ్యున్నతి విద్యతోనే సాధ్యమని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద సావిత్రి భాయి పూలే 132వ జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిభాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా బాలికల విద్య కోసం నిరంతరము కృషిచేసిన సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని, చిత్తశుద్ధితో సేవలు అందిస్తే సమాజం గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు బల్లెడ ఉషారాణి, ఆనింగి విజయ, బల్లెడ భారతి దేవి, లక్ష్మీబాయి, భావన శ్రీమణి, బెందాళం తేజేశ్వరి, కొత్తపల్లి రంగారావు, శ్రీరామ్ మూర్తి, సమళ్ల రాజబాబు, మొర్రి గోపి, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బొరివంక, బి.గొనపపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయులకు హెచ్ఎంలు బి మల్లేశ్వరరావు, ననవల రామకృష్ణ, ఖగేశ్వరరావు ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కవిటి శ్రీకళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల్లో భాగంగా ఐదవ తరగతి విద్యార్థిని సావిత్రిబాయి పూలే వేసిన వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని నీ అభినందించారు. సావిత్రిబాయి పూలే జననం, ఆమె చేసిన విశిష్ట సేవలు గూర్చి ప్రిన్సిపాల్ బిందు మాధవి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రాణి, గీత, నాగమణి, గీత, సంధ్య, ప్రణీత, భానుమతి, స్వర్ణ, అమూల్య తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలిలో : సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా, వారి సేవలను స్మరించుకుంటూ టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీసులో ఇంచార్జ్ కణితి కిరణ్ అధ్యర్యం లో ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే స్త్రీ విద్యా విప్లవ కారిణి ,నేటి మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత స్త్రీల బానిసత్వానికి విముక్తి మార్గదర్శిణి విద్యా విజ్ఞానం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను స్త్రీ జాతికి ప్రసాదించి అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త అని,భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని ఎందరో మహిళల జీవితాలలో అక్షర కాంతులు నింపిన తొలితరం ఉపాధ్యాయిని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ నాయకులు పెడడా త్రివేణి రావు,కొత్తూరు హరి,కుమారస్వామి,మెట్ట నరేష్, క్రాంతి, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయుని సావిత్రి భాయిపూలే అని మండల విద్యాశాఖాధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయు లను దుస్సాలువాలు, పూలమాలలతో ఘనంగా ప్రధానోపాధ్యా యులు బరాటం కామరాజు, ఆపస్ ప్రతినిధులు తమ్మినేని ఆనందరావు, చలపాక రమణ, రవిబాబు తదితర ఉపాధ్యాయులు సన్మానించారు. అలాగే బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి వి రమణమూర్తి ఆధ్వర్యంలో, విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులు డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయ లక్ష్మి, బి.నాగమణి లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏ.పి.ఎస్.ఎస్.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాదాన రాజు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించే ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని అన్నారు. ప్రతి బాలిక సావిత్రిబాయి పూలే వారసులుగా నిలిచి, ఆమె ఆశయసాధనకు పాటుపడడమే వారికి ఘనమైన నివాళి అని రాజు అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పంగ తిరుపతిరావు, టి.లోకేశ్వర రావు, ఉమాశంకర్, కొన్ని త్రినాధరావు, బి.శాంతారావు, వెంకటరెడ్డి, ఎర్రయ్య, లక్ష్మణరావు, అప్పలరాజు, తవిటిరెడ్డి, కృష్ణారావు, గోపాలరెడ్డి, శంకర్, పాల్గొన్నారు. సీతానగరం ఎంపీయూపీ పాఠశాల లో కార్యక్రమం నిర్వహించారు.

పోలాకిలో : భారత తొలి మహిళా ఉపాధ్యాయిని, మహిళా విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, వనవిష్ణుపురంలో ప్రధానోపాధ్యాయులు కె.రాజారావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. మంగళవారం మొదట సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులు శాసపు శివదేవి, ఎస్.హేమ లత, కె.శ్రీదేవి, ఎల్.రోజాలను ఘనంగా సన్మానించారు. అనంతరం రాజారావు మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళా అభ్యున్నతి సాధ్యమని తలచి బాలికల విద్య కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన సావిత్రి బాయి పూలే చిరస్మరణీయురాలని అన్నారు. ఉపాధ్యాయులు శాసపు శివదేవి, హేమ, రోజా, శ్రీదేవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ని నేటితరం ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణం కి పాటుపడాలని కోరారు. నేడు స్త్రీలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారానికి చదువు ఒక్కటే ఆయుధమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజారావు, అప్పారావు, ఎమ్. ఈశ్వరరావు, శాసపు శివదేవి, హేమలత, రోజా, శ్రీదేవి పాల్గొన్నారు.

సోంపేటలో : సావిత్రిభాయి పూలే జన్మదినం సందర్భంగా జైభీమ్‌సేన ఆధ్వర్యంలో సోంపేటలో మంగళవారం పలువురు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఉపాధ్యాయులు ఆర్.సుశీల, లక్ష్మిదేవి, ఎం.లీలారాణి, లక్ష్మినాయకో, భారతిలకు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి వారి సేవలను సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వెంకటరావు తదితరులు కొనియాడారు. కార్యక్రమంలో శ్రీకాంత్, హర్షవర్ధన్, శ్రీనివాసరావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి కార్యక్రమంలో కషాయం తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని శిలగాం గ్రామంలో పొలంబడి కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో నీమాస్త్రం కషాయం తయారీపై రైతులకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ మాట్లాడుతూ రసం పీల్చే పురుగులు, తెగుళ్ల నియంత్రణకు పురుగుల మందుకు ప్రత్యా మ్నాయంగా కషాయాలు వినియోగించాలని సూచించారు. అలాగే గొంగళి, కాండం తొలుచు పురుగు నియంత్రణకు ఈ కషాయం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లు, లబ్ధిదారులకు మేఘవరం, మాలగాం పంచాయతీ సర్పంచ్ లు పరపటి సునీత శ్రీనివాస్ రెడ్డి, సూరాడ వెంకటేష్ లు మంగళవారం పంపిణీ చేశారు. అలాగే మేఘవరం పంచాయతీ లో చట్టబద్ధమైన గ్రామపంచాయతీ సభ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో, ఎంపీటీసీ సూరాడ రాజారావు, సూరాడ తాతారావు, కంది లచ్చయ్య, పంచాయతీ కార్యదర్శి లు, వార్డ్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

22వ వార్డులో పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో కొత్తగా మంజూరైన పెన్షన్ లను మంగళవారం అవార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ అందజేశారు. అవార్డు వెల్ఫేర్ సెక్రెటరీ ఊర్వశి, వాలంటీర్ సునీతలతో కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను అందించారు. వార్డు పరిధిలో అర్హులైన వారికి అన్ని సంక్షేమ పథకాలు అందేలా తన వంతు నిరంతరం కృషి చేస్తానని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

మాట తప్పని, మడమ తిప్పని సీఎం జగన్

విశాలాంధ్ర-జలుమూరు : మాట తప్పని, మడమతిప్పని వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని సర్పంచ్ దామ మన్మధరావు అన్నారు. జలుమూరు మండలంలోని పోగోడు పంచాయతీలో మంగళవారం ఇటీవల నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మన్మధరావు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

పింఛన్ల పెంపుతో జీవితాల్లో కొత్త వెలుగులు : జెడ్పీటీసీ వెంకటరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వృద్ధులు, వికలాంగులు, వితంతవుల జీవితాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి కొత్తవెలుగు నింపారని జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు అన్నారు. మంగళవారం మండలంలో గల కొత్తపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు రూ. 2500 నుంచి రూ. 2750లకు పెంచారన్నారు. భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇంత పెద్దఎత్తున పింఛన్లు, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి గడపవద్దకే అందిస్తున్నారన్నారు. ప్రతీ వైసీపీ నాయకుడు, కార్యకర్త గర్వపడేలా జగనన్న పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మాళి రాము, వార్డు మెంబర్లు, వైసీపీ కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు జెడ్పీటీసీ వెంకటరావు పంచాయతీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పింఛను లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే మండలం మాసాహెబ్‌పేట పంచాయతీలో ఓ పింఛన దారులు శ్రీకాకుళం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో వారికి సంబందించిన వాలంటీరు కర్రి భారతి ఆయన వద్దకు వెళ్ళి పెంచిన పింఛను అందజేసింది. ఆమెకు సర్పంచ్ సంపతిరావు హేమసుందరరాజు అభినందనలు తెలియజేశారు.

ఉచిత ఉపాధి శిక్షణా కోర్సులు

విశాలాంధ్ర-పలాస: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో స్కిల్ హబ్ సెంటర్లల్లో ఉపాధి శిక్షణ ఇవ్వనున్నారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి.సాయిశ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పలాస నియోజకవర్గం హబ్ పరిధిలో డాక్టర్ వి.కణితీస్ గవర్నమెంట్ ఐటిఐలో జనవరిలో (ఫిట్టర్, ఫాబ్రికేషన్, ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సొల్యూషన్స్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఫిట్టర్ ఫ్రాబికేషన్ కోర్సుకు టెన్త్, ఆపై పాసైన విద్యార్హత కలిగిన 18-30 సంవత్సరాలు గల పురుషులు అభ్యర్థులు, ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్ సొల్యూషన్స్ కోర్సుకు 8వ తరగతి ఆపై పాసైన విద్యార్హత కలిగిన 18-30 ఏళ్ల లోపు వయస్సున్న పురుషులు మాత్రమే అర్హులుగా పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్లతో ఉపాటు ఉద్యోగావాకాశాలు కూడా కల్పిస్తారని, ట్రెనింగ్‌కు సంబంధించి జనవరి 7వ తేదీ శనివారం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కణితీస్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ పైల జవహర్, హబ్ కోఆర్డినేటర్ సెల్ నెం.6301046329 సోమేశ్వరరావులను సంప్రదించాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధ్యం

విశాలాంధ్ర-నరసన్నపేట/సారవకోట: ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయం ట్రైనర్, టి.రమణ అన్నారు. సోమవారం ఆయన నియోజకరవ్గంలో సారవకోట మండలం పద్మపురం గ్రామంలో రైతు రావాడ మోహనరావు తనకున్న 15ఎకరాల్లో పండ్లు, జీడిమామిడి, కూరగాయల తోటల్లో ప్రకృతి వ్యవసాయ ఎరువులు ఘన, ద్రవ, పంచగవ్య, ఎరువులతో పంటలకు స్థూల పోషకాల కొరకు వేయటం జరిగింది. అంతేకాక గ్రామంలోని రైతుల సమక్షంలో 1000కిలోల ఘనజీవామృతం ఎలా తయారుచేయాలో తెలియచేయించి, దాని ఉపయోగాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, బి.ఈశ్వరమ్మ, పి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దతో పౌష్టికాహారం : విద్యాసంక్షేమాధికారి కూర్మారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస ప్రభుత్వ పాఠశాలల్లో ని విద్యార్థులకు అందిస్తున్న రోజువారి మెనూ పద్ధతిలో జగనన్న గోరు ముద్ద పథకంతో పిల్లలకు సరిపడ పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు మండల విద్యా సంక్షేమ అధికారి పైడి కూర్మారావు తెలిపారు. మంగళవారం అక్కులపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో జగనన్న గోరు ముద్ద పథకాన్ని పరిశీలించి టెస్ట్ చేశారు. మధ్యాహ్నం అందిస్తున్న భోజనం గురించి పిల్లలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్త పరిచారు. పిల్లల తల్లిదండ్రుల కమిటీతో మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి పథకం, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ తదితర అంశాల కోసం అవగాహన కల్పించారు. ఈకార్య క్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు బొడ్డేపల్లి వేణమ్మ, మెట్ట లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతోపాటు హైస్కూల్ ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కిల్ హబ్ సెంటర్‌లో ఉచిత ఉపాధి శిక్షణా కోర్సులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ హబ్ సెంటర్లల్లో ఉపాధి శిక్షణ కోర్సులకు సంబంధించి ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ఆముదాలవలస నియోజకవర్గంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు జనవరిలో అసిస్టెంట్ ఎలక్ట్రిషన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్స్ లను ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి శ్రీనివాస్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి. సాయి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలయజేశారు. (అసిస్టెంట్ ఎలక్ట్రిషన్) కోర్సు కు టెన్త్ నుంచి పీజీ విద్యార్హత కలిగి 18-27ఏళ్ల లోపు వయసున్న పురుషులు అర్హులు. డేటా ఎంట్రీ ఆపరేటర్కోర్సు కు టెన్త్ నుండి పీజీ వరకు విద్యార్హత కలిగి 18-27 ఏళ్ల లోపు వయసున్న (పురుషులు మరియు స్త్రీలు అర్హులని పేర్కొన్నారు. కోర్స్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ల తో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తారు. ట్రెనింగ్ కు సంబంధించి జనవరి 7వ తేదీన అనగా శనివారం ప్రీ-అసెస్మెంట్(స్క్రీనింగ్ టెస్ట్) నిర్వహించబడును. అభ్యర్థులు అందరూ తమ సర్టిఫికేట్స్ మరియు ఆధార్ జెరాక్స్ సెట్స్‌తో హాజరు కాగలరని తెలియజేశారు. వివరాల కోసం 7569077449 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

డిగ్రీ అధ్యాపకుల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఎచ్చర్ల : ఏపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం 2023 క్యాలెండర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తన క్యాంప్ ఆఫీసులో మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా విసీ మాట్లాడుతూ రాష్ట్రంలోని యూనివర్సిటీల పరిధి డిగ్రీ కళాశాలన్నింటికీ కామన్ అకాడమిక్ క్యాలెండర్ తీసుకువచ్చిందని చెప్పారు. అక్కడ మీకు క్యాలెండర్ ప్రకారం తరగతులు, పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు. డిగ్రీ అధ్యాపకులు క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయం అన్నారు. డిగ్రీ స్థాయిలో నాణ్యమైన విద్య అందించేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిసిడిఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కే చత్రపతి జిసిడిఏ జోన్-1 అధ్యక్షుడు డాక్టర్ డి.పైడితల్లి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎస్ ఢిల్లీ రావు, పాలకమండలి సభ్యులు డాక్టర్ బుదుమూరు రాజేష్, దానేటి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ద్రవజీవామృతంతో నేల సారవంతం



విశాలాంధ్ర-ఎచ్చెర్ల:మండలంలోని జరజాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అధ్వర్యంలో రైతులు పంటలకు 400 లీటర్ల ద్రవజీవమృతాన్ని తయారుచేసుకున్నరు . ఈ జీవామృతం తయారీలో రైతులకి ఎలాంటి ఖర్చు ఉండదని మరియు పంటలకు అవసరమైన పోషకాలు అన్నీ కూడా నేలలో సమృద్ధిగా అభివృద్ధి చెందుతాయని అలాగే బయట నుండి తెచ్చే ఎరువులు పురుగు మందులు వినియోగించకుండా ఈ జీవామృతం పంటలకు ఉపయోగిస్తే అధిక దిగుబడులు వస్తాయని మరియు ఈ రసాయన వ్యవసాయాలు చేయడం వలన ఆరోగ్యం, నేల నిస్సారమైపోతుందని అందువలన రైతులందరూ కూడా ఈ ప్రకృతి సేద్యం చెయ్యాలని సిబ్బంది అయినా శ్రీదేవి, ధనుంజయ్ రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎర్రప్పడు మరియు రైతులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి : మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్

విశాలాంధ్ర-పోలాకి: ఇటువంటి అభివృద్ధి దేశంలో ఎక్కడా లేదని మళ్లీ ఆంధ్రకు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం ఉరజాం గ్రామంలో వైయస్సార్ పింఛన్ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జగన్ గెలుపుని దేశంలో అనేక సర్వేలు చెబుతున్నాయని దీంతో ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసం పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దారు శ్రీరాములు గురువిల్లి అప్పారావు కూన డిల్లేశ్వరరావు సాలిన నగేష్ కుమార్ సురవు అప్పారావు మాస్టారు వెలుగు సచివాలయం సిబ్బంది నాగరాజు పలువురు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోవడం జగన్‌కే సాధ్యం : జెడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-సోంపేట : ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే సాధ్యమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పేర్కొన్నారు. సామాజిక పింఛన్లను ప్రతి ఏటా పెంచుకుంటూ పోతామని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం అక్షరాల అమలు చేస్తున్నామని అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం కొత్తగా పెంచిన పింఛన్లను పిరియా సాయిరాజ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటిసి తడక యశోద, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, ఎంపిడిఓ బెందాళం వెంకటరమణ, శిలగాన భాస్కర రావు, తడక జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పలాస : టీడీపీ వ్యవస్థాపకులు పద్మశ్రీ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సావాలను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా పిలుపునిచ్చారు. మంగళవారం పలాస టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల పోస్టర్, ఆహ్వాన కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ మహానటుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు జిల్లా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పి.ఎం.జె బాబు, ఎం.రమేష్, గుత్తు చిన్నారావు, పి.విఠలరావులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికేట్లను సమర్పించాలి

విశాలాంధ్ర-పొందూరు : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఫిబ్రవరి 28 లోగా లైఫ్ సర్టిఫికేట్ల ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల పొందూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అంకం ధర్మారావు, పాలిశెట్టి సూర్యప్రకాశరావు కోరారు. ఈమేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఆన్లైన్ కేంద్రాల్లో బయోమెట్రిక్, ఐరిస్ ద్వారా సమర్పించుకోవచ్చునని పేర్కొన్నారు. ఆధార్, ఆధార్‌తో లింకయిన ఫోన్, పి.పి.వో, సి.ఎఫ్.ఎం.ఎస్ నెంబర్లను తీసుకునివెళ్లాలని కోరారు. బయోమెట్రిక్, ఐరిస్ విఫలమైతే మాత్రం సంబంధిత ట్రెజరీ పరిధిలోని డ్రాయింగ్ ఆధికారితో ధ్రువీకరించిన దరఖాస్తును ఫోటోను అతికించి ఎస్.టి.వోకు అందజేయాలని ధర్మారావు, సూర్యప్రకాశరావు కోరారు.

నేడు అంతరవర్సిటీ కుస్తీ పోటీలకు ఎంపికలు

విశాలాంధ్ర-ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరపున అంతర్వర్సిటీ కుస్తీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎంపిక శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో బుధవారం నిర్వహిస్తున్నట్లు వర్సిటీ స్పోర్ట్స్ టీం ప్రొఫెసర్ పీల సుజాత తెలిపారు. వర్సిటీ అనుబంధ కళాశాలలో చదువుతున్న ఆసక్తికర విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో మధ్యాహ్నం రెండు గంటలకు హాజరు కావాలన్నారు. అదనపు సమాచారానికి 79892 48994కు సంప్రదించాలన్నారు.

ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి



విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్ : శ్రీకాకుళం న్యూ కాలనీ లో జీన్ విజన్ లైబ్రరీ అధ్యక్షురాలు పత్తి సుమతి ఆధ్వర్యంలో సావిత్రీ భాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి ఆర్.వి.రమణ మూర్తి ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె రాసిన కవితను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పి.వి.దుర్గాప్రసాద్, భోగెల ఉమామహేశ్వరరావు దివ్య, రోజాలు తదితరులు పాల్గొన్నారు.

కురిగాంలో గడప గడపకు మన ప్రభుత్వం



విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కురిగాం, మహాదేవిపురం గ్రామాల్లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా వైసీపీ. నియోనికవర్గా పరిశీలకులు..పివివి సూర్య నారాయణ రాజు(సురేష్ బాబు), ఎమ్మెల్యే రెడ్డి శాంతి లు పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు ,గ్రామానికి జరిగిన అభివృద్ధి కి సంబంధించి ముద్రించి న కరపత్రాలు ను ఈ సందర్భంగా ప్రజలు కు అందజేశారు.. విరితో పాటూ స్థానిక వైపీపీ నాయుకులు పలువురు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తాం : ఎంపీడీవో

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని పలాస ఎంపిడివో రమేష్‌నాయుడు తెలిపారు. మంగళవారం లొద్దభద్ర సచివాలయం లో నూతనంగా మంజూరైన పింఛన్లు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలాస ఈవోపిఆర్‌డి మెట్ట వైకుంఠరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ మాధవరావు, పంచాయతీ కార్యదర్శి సద్గుణబాబు, కుప్పిలి తులసి, వైకుంఠరావు, జినగ నరేష్, రాకేష్‌రెడ్డి, చిన్నాచారి, లండ జోగారావు, కొత్త నీలకంఠం, బి.శశిభూషణలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కవిటి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 2023 సంవత్సర క్యాలెండర్, డైరీని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయం మజ్జి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు మార్పు బాలకృష్ణమ్మ సేవలను స్మరిస్తూ ఉపాధ్యాయులు ఐక్యమత్యంగా సాగాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బల్లెడ లక్ష్మణ మూర్తి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామ మూర్తి బిసాయి,శమళ్ళ రాజబాబు, సీనియర్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు కొత్తపల్లి రంగారావు, బల్ల ధర్మారావు, మార్కండేయ బిసాయి, కేశవ పురియ, త్రిలోచన, మొర్రి గోపి, బల్లెడ.ఉషారాణి, విజయలక్ష్మి, వంశీ, మనోజ్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

108 ఉద్యోగులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-పలాస : 108 ఉద్యోగులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని, 108 ఉద్యోగులు డిమాండ్ చేశారు. పలాస మంత్రి కార్యాలయంలో రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అరబిందో యాజమాన్యం వచ్చిన తర్వాత టెర్మినేషన్ చేసిన ఉద్యోగులను విదుల్లోకి తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిం చారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో తారక్, వెంకటరావు, మురళీమోహన్, కె.వి.రమణ, తిరుపతిరావు, నారాయణరావు, రాజేష్, పి.సత్యం, కె.శ్రీనివాసరావు, ఆనంద్ మోహన్‌లు ఉన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మకాలు జరపాలి

విశాలాంధ్ర-సోంపేట : పాలవలస, శాసనాం గ్రామాల్లో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె.జగన్మోహన్‌రావు, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, కొనుగోలు సిబ్బందితో కలిసి రైతు భరోసా కేంద్రం ద్వారానే ధాన్యం అమ్మకాలు జరపాలని, దళారుల మాయ మాటలకు మోసపోవద్దని రైతులకు చైతన్యపర్చగా పలాస, లక్కవరం, ధాన్యంమిల్లులు రికార్డులను, నిల్వలను తహశీల్దార్, ఆర్ఐ కిరణ్ కలిసి పరిశీలించారు. ధాన్యం శుభ్రపర్చి సురక్షితంగా నిల్వ చేస్తే జనవరి నెలాఖరు వరకు సేకరణ కొనసాగుతూనే ఉంటుంది. గోనెలు, హమాలీ, రవాణా చార్జీలు, రైతు ఖాతాలోనే జమ అవుతుంది. చిన్న సన్నకారు రైతులు 20, 30 బస్తాలు స్థానికంగానే తూకం సిబ్బంది పర్యవేక్షణలో వేస్తారని అన్నారు. రైతులు మిల్లులకు వెళ్లవల్సిన అవసరం లేదని, నాణ్యత పరిమాణాలను లోబడి ధాన్యం ఉంటే రైతు వేయించిన నికర పరిమాణంకు మద్ధతు ధర ఖాతాల్లో జమ చేస్తారని అన్నారు.

సమయపాలన పాటించండి... గరిష్ట వేతనం పొందండి

డ్వామా పిడి జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : సమయపాలన పాటించడం ద్వారా కూలీలు గరిష్ట వేతనాన్ని పొందాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పదక సంచాలకులు జివి చిట్టి రాజు కోరారు. మంగళవారం మండలంలోని చిలకపాలెం అల్లినగరం తదితర పంచాయతీల్లో పర్యటించి పరులను పరిశీలించిన పీడీ వేతనదారులతో మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఒక వరప్రదాయిని వంటదని అభివర్ణించారు. ఇక్కడ కూలీలే యజమానులు, రాజు, మంత్రి అని వారి అబీష్టం మేరకే పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రోజు రెండు పూటలా కనీసం ఆరు గంటల పాటు పని చేయాలని అన్నారు. గరిష్ట వేతనం పొందేందుకు అవసరమైన సాంకేతిక సలహాలను సిబ్బందిని అడిగి తెలుసుకోవా లన్నారు. ప్రభుత్వం కల్పించిన 100 రోజుల పనిదినాలను జాబ్ కార్డుదారులు సద్వినియోగం చేసుకొని 100 రోజులపాటు పనులకు రావాలన్నారు. ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిన తర్వాత జిల్లాలో వలసలు గణనీయంగా తగ్గాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిడీ వెంట ఏపిఓ శోభారాణి, ఈసీ నారాయణమ్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బెంతుఒరియా సర్టిఫికెట్‌పై విచారణ

విశాలాంధ్ర-మెళియాపుట్టి: బెంతుఒరియా కులధ్రువీకరణ సర్టిఫికెట్ విచారణ నిమిత్తం టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మెళియాపుట్టి మండలంలో గల శేఖరాపురం గ్రామాన్ని సందర్శించారు దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే... శేఖరాపురం గ్రామానికి చెందిన గౌతం చరణ్ ప్రధాన్ అనే వ్యక్తి ఇటీవల ఎంబిబిఎస్‌లో సీటు సంపాదించారు. బెంతు ఒరియాకు చెందిన కుల ధ్రువీకరణ పత్రం ఆయనకు అవసరం కావడంతో దరఖాస్తు చేసుకోగా ఆయన బెంతొరియా కాదని ఆయనపై ఫిర్యాదు నమోదు కావడంతో.. కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరుతూ గౌతం చరణ్ ప్రధాన్ కోర్టులో డబ్ల్యూ పి దాఖలు చేశారు. అందులో భాగంగా సోమవారం టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి శేఖరపురం గ్రామాన్ని సందర్శించి బెంతోరియా అనే కులం ఉందా? లేదా? అనే దానిపై ఆరా తీశారు. గ్రామస్తులతో మాట్లాడి ఆయా కులం సాంప్రదాయాలు తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. అవి పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గౌతమ్ చరణ్ తండ్రి డాక్టర్ దామోదర్ ప్రధాన్ ఇచ్చిన వివరాలను నమోదు చేసుకుని దర్యాప్తు నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఆయనతోపాటు తాహసిల్దార్ సరోజిని, ఆర్ ఐ వైకుంఠరావు, విఆర్ఓ రామయ్య గ్రామ సర్పంచ్ గణపతి ప్రధాన్, పలువురు గ్రామస్తులు తదితరులున్నారు.

చాణక్యను అభినందించిన జనసేన నాయకులు లోల్ల రాజేష్

విశాలాంధ్ర-కవిటి: భారత్ ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తున్న కళా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కళా ఉత్సవ్ 2022- 23 సంవత్సరం లో భాగంగా విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో సాంప్రదాయ శాస్త్రీయ గాత్ర సంగీతం విభాగంలో ప్రధమ బహుమతి పొంది, ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లో జనవరి 2వ తారీఖు నుంచి 10 వ తారీకు వరకు జరగబోవు జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు, కర్ణాటక గాత్ర సంగీతం విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మాస్టర్ చలపరాయి చాణిక్య చంద్ర కు, శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన పార్టీ ఇచ్చాపురం నియోజకవర్గం నాయకులు లోల్ల రాజేష్ ఆధ్వర్యంలో 2023 ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా దుస్సాలువతో సన్మానం చేసి జ్ఞాపికతో సత్కరించారు. శ్రీ చింతామణి అమ్మవారి కృపాకటాక్షాలతో జాతీయ స్థాయిలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయం సాధించాలని లోల్ల రాజేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సంగీత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలతో స్థానికులకు బేజారు

విశాలాంధ్ర-జలుమూరు : మండలం చల్లవానిపేట కూడలి వద్ద వీధి కుక్కల సంచారం రోజురోజుకు పెరిగిపోతుంది. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్థానికులు, ప్రయాణికుల పైన దాడికి తెగబడుతున్నాయి. చేపలు, చికెన్ దుకాణాల వ్యర్థాలు తింటూ కుక్కల సంచారం పెరిగిపోయింది. అటు టెక్కలి, మరోవైపు నరసన్నపేట, శ్రీముఖలింగం, పాతపట్నం వెళ్లేందుకు చల్లవానిపేట ప్రధాన కూడలి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. కుక్కల సంచారం అరికట్టాలని కోరుతున్నారు.

10న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఈనెల 10వ తేదీన స్థానిక మండల పరిషత్‌సమావేశ మందిరంలో ఉదయం 10గంటల నుంచి మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమా మల్లేశ్వరరావు ఆద్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించటం జరుగుతుందని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్ మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోగల సర్పంచ్‌లు, ఎంపీటీసీ అడిగే ప్రశ్నలకు పూర్తి సమాచారంతో అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు.

ప్రతి పేదవాడికి వైసీపీ అండ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోణరెడ్డి, వైసీపీ ప్రభుత్వం ప్రతి పేదవారికి అండగా నిలిచిందని సర్పంచ్‌లు లోలాక్షి, ఉషా, ఎంపిటిసి పరమేశ్వరి లు అన్నారు. పింఛను వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అక్కుపల్లి సచివాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహనరెడ్డి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పింఛన్లు 2750 రూపాయలు పంపిణీ చేశారు. కన్వీనర్లు యంపల్ల యోగేశ్వరరావు, డొంక విద్యాసాగర్, కోడ సోమేశ్వరరావు, దుర్యోదనరావులు పాల్గొన్నారు.

నేడు విప్లవ సేనాని వీరగున్నమ్మ వేడుకలు

విశాలాంధ్ర-పలాస : కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం విప్లవ సేనాని వీరగున్నమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు దర్శకులు గూన అప్పారావు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారని, కనుక ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

రెవెన్యూ సర్వీసులు సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన రెవెన్యూ మంత్రి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసులు సంఘం యొక్క 2023 సంవత్సర డైరీ, క్యాలెండర్ లను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా పెద్దపాడు క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతి, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కె.శ్రీరాములు, కార్యదర్శి బి.వి.వి.యెన్. రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి జి.ఎల్.ఈ శ్రీనివాసరావు, శ్రీకాకుళం డివిజన్ అసోసియేట్ ప్రెసిడెంట్ యెస్. గణపతి రావు, గార తహసీల్దార్ ఎస్. సుధాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాచరణపై టీడీపి సమీక్ష

విశాలాంద్ర-కొత్తూరు : తెలుగుదేశం అధిష్టానం పిలుపు మేరకు జరుగుతున్న వివిధ కార్యక్రమాలు పై సమీక్ష జరిగింది. పార్టీ క్లస్టర్, యు నిట్ ఇంఛార్జిలతో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ ..నియోజకవర్గ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే కలమాట వేంకట రమణ పాల్గొన్నారు..పార్టీ యువ విభాగం మండల అధ్యక్షులు చింతాడా కోటేశ్వరరావు ,పార్టి సీనియర్ నాయుకులు మాత ల గాంధీ తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా ముగిసిన మండలపరిషత్ బడ్జెట్ సమావేశం



విశాలాంధ్ర - పొందూరు : మండలపరిషత్ అధ్యక్షురాలు కిల్లి ఉషారాణి అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండలపరిషత్ సర్వసభ్యసమావే శంలో 2023-24 అంచనా బడ్జెట్ను ఏకగ్రీవంగా ఆమోదించారు. 2023-24 ఏడాదికాలానికి అంచనా బడ్జెట్గా 20 కోట్ల 13 లక్షల 64 వేల 600 రూపాయలుగా అంచనా వేసారు. ఆదాయం 20కోట్ల 18లక్షల 32 వేల 100 రూపాయలు కాగా వ్యయం 20కోట్ల 13 లక్షల 14వేలగా నిర్ధారించడంతో 5లక్షల 18వేల 100 మిగులును చూపించారు. ఇందులో ఎక్కువ బాగం 16కోట్ల 94 లక్షల 33 వేలు జాతీయుపాధి పథకం వ్యయంకాగా సిబ్బంది జీతభత్యాలు ఇతర అలవెన్సులకు 2కోట్ల 28లక్షల 46 వేల 600 వ్యయం చేయనున్నారు. మండల పరిషత్ సభ్యుల గౌరవవేతనానికి రూ.8 లక్షల 28వేల800 వినియోగించనున్నారు. 2022-23 సం వత్సరానికి సవరణ బడ్జెట్లో ఆదాయం 19 కోట్ల15 లక్షల 14 వేల 100 రూపాయలు 19కోట్ల0లక్షల 80 వేల 300 వ్యయం చేయగా 5లక్షల 60 వేల 200 మిగులు చూపించారు. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడంతో బడ్జెట్ తీర్మాణం జరిగింది. ఈ సమావేశానికి టీడీపీ ఎంపీటీసీలు ఎవరూ హాజరుకాలేదు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ ఎల్. కాం తారావు, ఎంపీడీవో హరిహరరావు, ఏవో మురళీకృష్ణ వైస్ ఎంపీపీలు చల్లమాంబ, వి. శ్రీదేవి, ఎంపీటీలు ఎస్. దివ్య. సూర్యారావు తదితరులు హాజరయ్యారు.